www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :356 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15 ఆదివారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 356 | Rangareddy | Editor : Yela.Purushotham | 15 Sunday, MARCH 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad




## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




చౌటుప్పల్ 14 మార్చి (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.జనసేన పార్టీ 13 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జనసేన నాయకుడు ఆముదాల పరమేశ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ,నేతాజీ, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ లే మనకు స్ఫూర్తి అని చెబుతూ జన సైనికులతో నిశ్చయ ప్రతిజ్ఞ చేపించారు.అనంతరం వారు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలే నా శ్వాసగా, సామాజిక మార్పు కోసం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తానని మనస్ఫూర్తిగా ప్రమాణం చేస్తున్నాను. పదవుల కోసం కాదు, ప్రజా సంక్షేమం కోసమే నా ఈ ప్రయాణం.రాజకీయాల్లో ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని ప్రలోభాలు వచ్చినా తలవంచను నా ఆశయం పవిత్రమైనది, నా పోరాటం నిజాయితీతో కూడుకున్నది జనసేన జెండా నా గుండె మీద ఉన్నంత కాలం, నా చివరి శ్వాస వరకు జనసేన సైనికుడిగానే కొనసాగుతానని ముక్కోటి దేవతల సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు.జై హింద్, జై జనసేన,భారత్ మాతాకీ జైఅంటూ ప్రతిజ్ఞ చేయించారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న యుద్ధం ఆయన కోసం కాదు రానున్న తరాల భవిష్యత్తు కోసం మార్పు అనేది ఒక్క రోజులో రాదు ఓర్పు, సహనం అవసరం. దానికి దశాబ్దాల సమయం పట్టవచ్చు. ఇప్పుడున్న యువతను శక్తివంతంగా తయారు చేయడమే జనసేన పార్టీ మిషన్ అంటూ ఆయన తెలిపారు.జన సైనికులతో కలసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆముదాల పరమేశ్,పీక ప్రవీణ్ కుమార్, పల్చం శ్రీకాంత్,చిన్నం ప్రశాంత్, రాజీవ్ ,సంజయ్, శ్రీకాంత్,కృష్ణారెడ్డి, శివారెడ్డి, రమణ బాబు,రామకృష్ణ, సాయి, శివ, వంశి, నజీర్ ,సన్నీ, శ్రవణ్, రాజు, జన సైనికులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జగిత్యాలలో భారీ ర్యాలీ



జగిత్యాల్ మార్చి 14 (నగర నిజం) రాష్ట్రీయ స్వయంసేవక సంగ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శాంతియుతంగా కొనసాగింది. స్వయంసేవకులు క్రమశిక్షణతో పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు. కార్యక్రమం సందర్భంగా సంఘ్ నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ సందర్భంగా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సంఘ్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్




- గ్రామ ప్రజలు ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా
- వెంకటాయపల్లి సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు

మార్చి 14,(నగరనిజం ప్రతినిధి) ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను శనివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,పంచాయతీ సెక్రెటరీ శివ.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రలలో మొత్తం ఎంతమంది ఉన్నారు,రోజు ఎంత మంది వస్తున్నారు అని హాజరు పట్టికను తనిఖీ చేశారు.అంగన్వాడి విద్యార్థులతో పాటు గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు అందాల్సిన పౌష్టికారం వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా నర్సరీ మరియు చెత్త డంపింగ్ యార్డ్ ను కూడా సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మరియు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.

## దమయపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం




మార్చి 14,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కోయిల కొండ మండలం దమయయపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మహేశ్వరి అధ్యక్షతన మహిళలకు మహిళా సాధికారత గురించి అవగాహన కార్యక్రమంను శనివారం రోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా గా ఎంపీడీవో ధనుంజయ గౌడ్,ఎంపీఓ చంద్ర శేఖర్ గారు,ఏపీఓ నర్సయ్య,ఎస్ఐ తిరుపాజి,ఏహెచ్టియు ఎస్ఐ సుజాత,పంచాయతీ కార్యదర్శి రాకేష్ చంద్ర మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు హాజరు అయ్యారు.ఈ కార్యక్రమం నందు మహిళలకు లోన్లు,చిన్న బిజినెస్లు ఎలా చేసుకోవాలి,ప్లాస్టిక్ ఉపయోగం తగ్గించడం,సైబర్ క్రైమ్, మానవ అక్రమ రవాణా నిరోధం గురించి,బాల్య వివాహాల గురించి,మహిళ సంఘ సభ్యుల పథకాల గురించి అవగాహన కల్పించడం అయినది.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి,గార్లపాడ్ సర్పంచ్ కాంతమ్మ,మండల కాంగ్రెస్ నాయకులు జీనుగా రవి,రవి నాయక్,శేఖర్,సత్య పాల్ రెడ్డి గారు,గ్రామ ఉప సర్పంచ్ రాజు నాయక్ వార్డు సభ్యులు సుజాత రమేష్,సత్యం,రాధిక,మొగులయ్,శిరీష,బాలయ్య,రమేష్ నాయక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తట్టి అన్నారం మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి కుమార్తె జాహ్నవి - యశ్వంత్ రెడ్డి దంపతుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం / నగరనిజం.

## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం








- పార్కు స్థలాన్ని పరిరక్షించిన తహసిల్దార్ రాజేష్

నగర నిజం న్యూస్, జవహర్ నగర్, తేదీ: 14 మార్చి: పార్కుల స్థలాలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని కాప్రా మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. మల్కాజ్ గిరి జోన్ కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ ప్రాంతంలోని రాజీవ్ గాంధీ నగర్ బస్తికి చెందిన పార్కు స్థలాన్ని ఆక్రమించి కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ చర్యలు చేపట్టారు. పార్కు స్థలంలో నిర్మించిన అక్రమ బేస్మెంట్ నిర్మాణాలను జేసీబీ సహాయంతో పూర్తిగా తొలగించారు. ఈ చర్యలతో పార్కు స్థలాన్ని అధికారులు పరిరక్షించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ మాట్లాడుతూ మళ్లీ ఎవరైనా పార్కు స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించకుండా చట్టాన్ని గౌరవించాలని ప్రజలకు సూచించారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు





- వి. జగదీశ్వర్ గౌడ్

కుత్బుల్లాపూర్, 14 (నగర నిజం ప్రతినిధి): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అన్ని మతాల మూల సారాంశం మానవత్వమేనని, సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ఐక్యతతో కలిసి జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మదీనాగూడ డివిజన్ పరిధిలోని మదర్సా ఇస్లామియా గుల్జార్-ఎ-మదీనాలో స్థానిక నాయకుడు బాజీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ రంజాన్ మాసం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు వీరేందర్ గౌడ్, సయ్యద్ తహేర్ హుస్సేన్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, కామినేని శ్రీనివాసు, తిరుపతి, రవి కుమార్, నాగేశ్వర్ రావు, బాలకృష్ణ, సాయి యాదవ్, నవీన్ యాదవ్, భరత్, ఖాజా, ఫిరోజ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్దాపూర్ గ్రామంలో కుక్కలకు ఉచిత యాంటీ రాబీస్ వ్యాక్సిన్ డాక్టర్ దేవి రెడ్డి వి.ఎ.ఎస్ అమ్దాపూర్






**మొయినాబాద్, మార్చి 14 (నగర నిజం):** శనివారం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రం, అమ్దాపూర్ లో పశు వైద్య అధికారి డాక్టర్ దేవి రెడ్డి మాట్లాడుతు కుక్కలకు యాంటీ రాబీస్ వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. రాబీస్ వ్యాధి ఇది ఒక జూనోటిక్ వ్యాధి . జూనిసెస్ అంటే అంటువ్యాధులు, ఇవి జంతువుల నుండి మనుషులు కు, ప్రత్యక్ష లేదా పరోక్ష తాకిడి, వెక్టార్ బోర్న్ లేదా ఆహారం ద్వారా వ్యాప్తి చెందుతాయి. కావున పెంపుడు జంతువుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా లేకుంటే మన ప్రాణాలకు ముప్పు తప్పదు. కావున ఇళ్లల్లో పెంచుకునే పెంపుడు జంతువులు ను వీలైనంత వరకు ఇంటి బయట ఉంచడం, అవి ఉండే ప్రాంతాలను కూడా శుబ్రంగా ఉంచాలి. పిల్లలు పెంపుడు జంతువులు తో ఆడుకున్న వెంటనే స్నానం చేయాలి లేదా చేతులు ను శుబ్రంగా కడ గాలి. పశువులను కూడా దూరం గా షెడ్లలో ఉంచాలి. పశువులకు ఆహారం అందించేటప్పుడు, పాలు పితికేటప్పుడు యజమానులు మాస్క్ లు ధరించాలి లేదా తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలి. పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తి లను బాగా ఉడికించి న తరువాత తినాలి. పెంపుడు జంతువుల కు, పశువులకు ముంద స్తుగా టీకాలు వేయించు కోవాలి. ప్రమాదవశాత్తూ పెంపుడు జంతువు లు కరిసిన లేదా రక్కిన వైద్యులను సంప్రదించాలి. అలాగే వీధి కుక్కలు కరిచి నప్పుడు తీసుకోవాల్సిన కుక్క కాటు నివారణ చర్యలు, వీధి కుక్కలు మనల్ని దాడి చెయ్యడానికి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్ట్రాట్ డాగ్స్ నిర్వహణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్దాపూర్ సర్పంచ్ మద్యపాగ కృష్ణ, వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ అధికారులు, పశు వైద్య సిబ్బంది గోపాలమిత్ర శ్రీను, అటెండర్ రవి, రైతులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టికా



**మొయినాబాద్, మార్చి 14 (నగర నిజం):** గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం లో భాగంగా శనివారం అమ్దాపూర్ గ్రామంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ దేవి రెడ్డి వి.ఎ.ఎస్ మట్లాడుతు రైతులు మీ గ్రామాలకు పశు వైద్య సిబ్బంది వచ్చినపుడు మీరు సహకరించగలరు. మరియు సీజనల్ వ్యాధులనుండి పశువలను కాపాడుకోగలరని, ఈ యొక్క కార్యక్రమంన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మనవి. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్. రవి, గోపాలమిత్ర శ్రీను సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్




**హైదరాబాద్ మార్చ్ 14 (నగరనిజం న్యూస్ );:** డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ప్రాంతంలో ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంప్‌లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. సొసైటీ ఎగ్జిగ్యుటి మెంబెర్ జి. మాధవి నేత్రుత్వం లో జరిగిన ఈ కార్యక్రమంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు మరియు పంటి (దంత) సమస్యలకు సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించారు. అవసరమైన వైద్య సలహాలు అందజేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను వివిధ ప్రాంతాల్లో నిరంతరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్య బృందం మరియు వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దషాపూర్ సెక్రెటరీ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపిస్తాం






- **శంషాబాద్ ఎండిఓ మున్నీ**
- **బీఆర్ఎస్ వార్డు సభ్యుల ఆరోపణలు, మీడియా కథనాలపై స్పందించిన ఎంపీడీవో**
- **ఎంపీఓ చేత విచారణ జరిపిస్తామని ప్రకటన**

**రాజేంద్రనగర్, మార్చి 14 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి పై వచ్చిన అవినీతి అక్రమాల ఆరోపణలపై విచారణ జరిపిస్తామని శంషాబాద్ ఎంపీడీవో మున్నీ ప్రకటించారు. ఈ మేరకు శంషాబాద్ ఎంపీఓ చేత విచారణ జరిపిస్తామని ఆమె వివరించారు. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న జితేందర్ రెడ్డి ఇష్టానుసారంగా నిబంధనల విరుద్ధంగా బడా బాబులకు డోర్ నెంబర్లు కేటాయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పంచాయతీ వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సభ్యులు చేసిన ఆరోపణలకు సంబంధించి మీడియా లో వచ్చిన కథనాలకు శంషాబాద్ ఎంపీడీవో మున్నీ శనివారం నాడు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి తమ దృష్టికి రాలేదని, అయితే పంచాయతీ సభ్యులు చేసిన ఆరోపణలు, మీడియాలో వచ్చిన కథనాల మేరకు ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. ఈ మేరకు శంషాబాద్ ఎంపీఓ చేత విచారణ జరిపించి ఆరోపణలు నిజమని తేలితే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో మున్నీ ప్రకటించారు.



# తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా అవతరించడం చారిత్రక ఘట్టం

- **కప్పాటి పాండురంగారెడ్డి**
- **కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జాగృతి జిల్లా అధికార ప్రతినిధి కప్పాటి పాండురంగారెడ్డి**
- **జాగృతి రాజకీయ పార్టీగా అవతరించడం పట్ల కవితకు అభినందనలు తెలిపిన కప్పాటి**



**రాజేంద్రనగర్, మార్చి 14 (నగరనిజం ప్రతినిధి):** తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న విభిన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా అవతరించడం చారిత్రక అవసరమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కప్పాటి పాండురంగారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించినందుకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు జన్మదినోత్సవం జరుపుకుంటున్న కల్వకుంట్ల కవితకు కప్పాటి పాండురంగారెడ్డి శుభాకాంక్షలు చెప్పారు. కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న జాగృతి సీనియర్ నేత అప్పటి పాండురంగారెడ్డి.... ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో విభిన్న రాజకీయ పరిస్థితులు నెలకొన్న తరుణంలో తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించినందుకు ఆయన కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు చెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు జాగృతి పేరుతో తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన ఘనత కల్వకుంట్ల కవిత దక్కుతుందని పాండురంగారెడ్డి అభిప్రాయపడ్డారు. నిరంతరం ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ తరుణంలో ప్రజలు తెలంగాణలో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని కప్పాటి పాండురంగారెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షతోపాటు అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటిన ఘనత కల్వకుంట్ల కవితకు దక్కిందన్నారు. ఇప్పుడు అదే స్పూర్తితో కల్వకుంట్ల కవిత జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించి రాజకీయ రంగంలోకి అడుగుపెడుతుండడం శుభ సూచకమని కప్పాటి పాండురంగారెడ్డి చెప్పారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రజా సమస్యలపై తెలంగాణ జాగృతి పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని పాండురంగారెడ్డి ప్రకటించారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం ఎదుట పార్టీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**హైదరాబాద్ మార్చ్ 14 (నగరనిజం న్యూస్ );** పార్లమెంటు ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అవమానించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీల తీరును ఖండిస్తూ, బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఎదుట పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో రాంచందర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ భవనం ప్రవేశద్వారం వద్ద ఎటువంటి సమావేశాలు నిర్వహించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ..., వాటిని పూర్తిగా పట్టించు కోకుండా కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ భవనం మెట్లపై కూర్చొని టీ తాగుతూ, పిక్నిక్ స్పాట్ లా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటిదని, అక్కడ ప్రజాసమస్యలపై చర్చలు జరగాలని, ప్రభుత్వ దృష్టికి ప్రజల సమస్యలను తీసుకువెళ్లే అత్యంత గౌరవనీయమైన వేదికగా దాన్ని చూడాలని పేర్కొన్నారు. అలాంటి స్థలాన్ని పిక్నిక్ స్పాట్‌లా మార్చి, జోకులు వేసుకుంటూ, కాలుమీద కాలు వేసుకుని వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని విమర్శించారు. సభలో చర్చించే దమ్ము లేదు.. బయట నిబంధనలు పాటించే ఓపిక లేదు. రాహుల్ గాంధీకి పార్లమెంట్ అంటే పిక్నిక్ స్పాట్‌గా మారింది. ఇది ప్రజాస్వామ్య దేవాలయాన్ని అవమానించడమే" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఎల్‌పీజీ కొరత ఉందంటూ కాంగ్రెస్ ఒకవైపు అబద్ధాలు ప్రచారం చేస్తోందని, అదే సమయంలో కేంద్ర మంత్రి... పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని లెక్కలతో వివరణ ఇచ్చిన తర్వాత కూడా సమాధానం వినకుండా బయటకు వచ్చి, సస్పెండ్ అయిన ఎంపీలతో కలిసి పార్లమెంటు ఆవరణలో టీ తాగుతూ, బిస్కెట్లు తింటూ పార్లమెంటరీ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం రాజ్యాంగ వ్యవస్థలను అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీకి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రతిపక్ష పార్టీలకూ అంతే బాధ్యత ఉండాలని, కానీ కాంగ్రెస్ ఆ బాధ్యతను విస్మరిస్తోందని విమర్శించారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారు బాధ్యతాయుత నాయకత్వంతో ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన అటల్ బిహారీ వాజ్ పేయి గారిని యునైటెడ్ నేషన్స్ సమావేశాలకు పంపిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ఆ విలువలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. స్పీకర్ విధించిన నిబంధనలను పట్టించుకోకుండా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ మెట్లపై కూర్చొని టీ తాగడం ప్రజాస్వామ్య వ్యవస్థపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. భారత ప్రజలను అవమానించిన ఈ చర్యకు నిరసనగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు.

# శంషాబాద్‌లో ఎస్ఎఫ్ఐ ఆందోళన





- రెండవ శనివారం హాలిడే ఇవ్వకుండా స్కూల్ నడుపుతున్నారని ఎస్ఆర్ డిజి స్కూల్ వద్ద ఆందోళన చేపట్టిన ఎస్ఎఫ్ఐ
- ఫర్నిచర్ ధ్వంసం చేసిన ఆందోళనకారులు
- ఆందోళనలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్
- ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు

**రాజేంద్రనగర్, మార్చి 14 (నగరనిజం ప్రతినిధి):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండవ శనివారం హాలిడే ఇవ్వకుండా స్కూల్ నడుపుతున్నారంటూ శంషాబాద్ లో ఎస్ఎఫ్ఐ ఆందోళన చేపట్టింది. ప్రభుత్వం నిబంధనలకు నీళ్ళొదులుతూ హాలిడే నాడు కూడా విద్యార్థులను బలవంతంగా పాఠశాలకు రప్పిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్ స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని మధురానగర్ కాలనీలో ఎస్ ఆర్ డి జి స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండవ శనివారం విద్యార్థులకు హాలిడే ఇవ్వకుండా స్కూల్ నడుపుతున్నారంటూ స్కూల్ వద్ద ఆందోళనకు దిగారు. స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. దీంతో స్కూల్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.... ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్..... ఎస్ ఆర్ డి జి స్కూల్ యాజమాన్యం ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో కూడా స్కూల్ నడుపుతూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి ముక్కు పిండి ఫీజులు వసూలు చేయడానికి సెలవు దినాల్లో కూడా విద్యార్థులను స్కూలుకు రప్పిస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శంషాబాద్ లోని మిగతా ప్రైవేట్ పాఠశాలలన్నీ రెండవ శనివారం నాడు సెలవు ప్రకటించగా ఎస్ ఆర్ డి జి స్కూల్ యాజమాన్యం మాత్రం యధావిధిగా స్కూల్ నడపడం శోచనీయమన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన ఎస్ ఆర్ డి జి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కత్తుల ప్రణయ్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.



# శ్వేత గార్డెన్స్‌లో ఎస్3 ప్రీమియం లైఫ్ స్టైల్ & ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సీజన్: 7 ప్రారంభం



**ఎల్బీనగర్, మార్చి 14 (నగర నిజం):** "స్వప్న రెడ్డి" ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియం లైఫ్ స్టైల్ అండ్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ సీజన్: 7" కార్యక్రమం కొత్తపేట శ్వేత గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి "ముఖ్య అతిథిగా చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి" హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యాషన్ మరియు లైఫ్ స్టైల్ రంగాల్లో జరుగుతున్న కొత్త ఆవిష్కరణలను ప్రజలకు పరిచయం చేసే వేదికగా ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. స్థానిక డిజైనర్లు, వ్యాపారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మరియు తమ ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. మహిళలు, యువత కోసం డిజైనర్ వస్త్రాలు, జ్యువెలరీ, హ్యాండ్‌మేడ్ వస్తువులు, లైఫ్ స్టైల్ ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉంచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన దుస్తులు, జ్యువెలరీ, ఫుడ్ స్టాల్స్, వినోద కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండే ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితంగా కల్పించారు. అలాగే సందర్శకుల కోసం ప్రత్యేకంగా "మెగా లక్కీ డ్రా" కూడా ఏర్పాటు చేశారు. షాపింగ్ చేయడానికి వచ్చిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. నగరంలోని పలువురు వ్యాపారులు, మహిళా వ్యాపారులు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రిషి, శ్రీధర్, గణేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామపంచాయతీ వద్ద డ్రైనేజీ మరమ్మతు పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజల ధన్యవాదాలు



**వలిగొండ మార్చి 14:( నగర నిజం)**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు మరమ్మతు పనులను ప్రారంభించారు. గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ ఎమ్మెల్యే దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ సమస్యపై స్పందించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే నిధులు కేటాయించి డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ వద్ద డ్రైనేజీ మరమ్మతు పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజల సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్
- క్రైస్తవ సమాజానికి పాటుపడుతున్న దీపక్ జాన్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) :** క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్, ఐయంపీసీ చైర్మన్ రెవ్.డి.కరుణాకర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పాస్టర్ ఎం.విక్టర్ సన్నుత్, తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఐసీపీసీలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా గ్రేవియార్డ్స్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్రైస్తవ సమాజ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. బీద విద్యార్థులకు స్టైఫండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, ఉపాధి కోసం లోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి చర్చికి చర్చి అలంకరణ కోసం రూ.30 వేలు, క్రిస్మస్ సందర్భంగా లవ్ ఫీస్ట్ నిర్వహణకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీసీ సర్టిఫికెట్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి స్వయంగా రెవిన్యూ అధికారులతో మాట్లాడి సర్టిఫికెట్లు అందేలా సహాయం చేస్తున్నామని ఆయన తెలిపారు. క్రైస్తవులపై లేదా చర్చిలపై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సమస్యలతో వచ్చే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా స్వాగతించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా రాబోయే రెండు మూడు నెలల్లో జీఓ జారీ చేసి అర్హులైన పేద క్రైస్తవులకు వ్యాపారం ప్రారంభించేందుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రయాణ సౌకర్యం కోసం ఎలక్ట్రిక్ స్కూటర్లు, పాస్టర్లకు నెలసరి వేతనం అందించే అంశాలపై కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో క్రైస్తవుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద క్రైస్తవులను ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీపీసీ అధ్యక్షులు రెవ.కె.దినాకర్ మాట్లాడుతూ.. క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్ క్రైస్తవులకు ఒక దీపం, దిక్సూచి వంటివారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులు చేపట్టి పేద క్రైస్తవులకు మరిన్ని సేవలు అందించాలని దేవునికి ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీపీసీ కార్యదర్శి రెవ.ఆర్.దేవకుమార్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పారదర్శకంగా సేవలందించేందుకు కృషి

- అవినీతి లేకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మునగనూర్ లో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) :** ప్రజలకు పారదర్శకంగా సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిబట్ల సర్కిల్ పరధిలోని మునగనూరులో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయంతో మునగనూరు, తొర్రూరు, రాగన్నగూడ, తుర్కయంజాల్, మన్నెగూడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం వనస్థలిపురం వెళ్ళల్సిన అవసరం ఇకపై ఉండదని తెలిపారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో పనూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాంత ప్రాంత ప్రజలు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఈ కార్యాలయం ప్రారంభంతో సమయం మరియు ఖర్చు రెండూ తగ్గి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం మునగనూరు కు రాకుండ అడ్డుకుడేందుకు కొందరు కుట్రలు చేసిన, పట్టుపట్టి మీకోసం మునగనూరు కు తీసుకువచ్చానని ఎమ్మెల్యే తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిపించాలన్నారు. ఎక్కడ అవినీతి అనేది లేకుండా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ వద్ద ఫ్లైఓవర్ పై రోడ్డు ప్రమాదం






- గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి
- మృతుడు పెద్ద షాపూర్ కు చెందిన ఎర్ర మోహన్ గా గుర్తించిన పోలీసులు
- ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మోహన్

**రాజేంద్రనగర్, మార్చి 14 (నగరనిజం ప్రతినిధి):** హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలోని శంషాబాద్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర మోహన్ గా పోలీసులకు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మోహన్ ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన మృతుడు ఎర్ర మోహన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అయితే బైక్ పై ఇంటి నుండి శంషాబాద్ వైపు బయలుదేరిన మోహన్ ను ఫ్లై ఓవపై పై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో స్థానికులు అతన్ని హుటాహుటిన శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అయితే పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఎర్ర మోహన్ శుక్రవారం నాడు మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోహన్ కుటుంబానికి న్యాయం చేయండి :కుటుంబ సభ్యులు

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయిన ఎర్ర మోహన్ కుటుంబానికి పోలీసులు తగిలిన న్యాయం చేయాలని వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్ ను అరెస్టు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని వారు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఎర్ర మోహన్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో అతని కుటుంబం వీధిన పడింది

## రాజీ మార్గమే రాజ మార్గం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**వలిగొండ మార్చి14( నగరనిజం )** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించేందుకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ గౌరవ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. జయరాజు సూచనల మేరకు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి వి. మాధవి లత, రామన్నపేట మండల న్యాయ సేవా సమితి చైర్‌పర్సన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. శిరీష, రెండవ తరగతి మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శ్రీ డి. సత్తయ్య పాల్గొన్నారు. అదేవిధంగా న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ అడ్వకేట్లు, అలాగే పోలీసు శాఖ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులను రాజీ మార్గంలో త్వరగా పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీసు శాఖ, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు లోక్ అదాలత్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) :** గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం అని డీఎల్పీఓ సాధన అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిరంతరం ప్రజల కోసం ప్రజల ఆరోగ్యం కోసం వీధులను శుభ్రపరుస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు అమోఘం అని అన్నారు. కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉషా కిరణ్, గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి, ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎన్ కళాశాలలో చిప్ డిజైన్ సెంటర్ ప్రారంభం




**ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) :** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇండియా సెమీకండక్టర్ మిషన్‌కు అనుగుణంగా ఏవీఎన్ కళాశాలలో చిప్ డిజైన్ సెంటర్‌ను ఐఎస్ఆర్ఓ - ఏడీఆర్ఐఎన్ శాస్త్రవేత్త డా.విజేందర్ బుసిరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత భవిష్యత్తుకు కృత్రిమ మేధస్సు మరియు సెమీకండక్టర్ టెక్నాలజీ యొక్క అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. మరో కార్యక్రమంలో డా.విజేందర్ బుసిరెడ్డి అంతరిక్ష అన్వేషణలో యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.పి.నాగేశ్వర రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.షేక్ అబ్దుల్ నబీ, ఆర్డీ విభాగాధిపతి డా. జి.ధనలక్ష్మి, హెచ్ఓడీలు, ఆర్డీ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు అలసత్వం వీడాలి

- జీరో బిల్లు సమస్యను వెంటనే పరిష్కరించాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- వివిధ గ్రామాల్లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక




**ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని, కొంతమంది అధికారులు అలసత్వం వీడాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం యాచారం మండలం గునగల్, మొండిగౌరెల్లి, యాచారం, చౌదర్ పల్లి, చింతుళ్ళ, గ్రామాల్లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకె పాలనను అందిస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించటానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం తీసుకుందని అన్నారు. అధికారులు ప్రజాసమస్యలపై దృష్టిసారించాలని, వారి కష్టాలను వారి గడపదాకా వెళ్లి తెలుసుకుని పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపడుతున్న ప్రతీ పథకం పేదవారికి చేరాలని, అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని ఆ బాధ్యత పూర్తిగా అధికారుల పైననే ఉందని ఎమ్మెల్యే అన్నారు. గృహ జ్యోతి పథకంలో జోరో బిల్లు రావటం లేదని ప్రజలు ఎమ్మెల్యే అడగగా అధికారులను సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సంక్షేమ పథకాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని, వారికీ పథకం వస్తుందో లేదో రాకపోతే దానికి గల కారణం వారికీ అర్థం అయ్యేలా వివరించాలని తెలిపారు. కొంతమంది అధికారులు అలసత్వం వీడాలని అన్నారు. అధికారులపై తనకు కోపం ఉండదని పని చేసే అధికారులను గౌరవిస్తామని, పని చేయనివారి ఊపక్షించేది లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, తహశీల్దార్ అయ్యప్ప, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు మస్కు అనిత, బాసాని బుచ్చిరెడ్డి, కోలన్ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశంలో అక్రమ కట్టడాల రాజ్యం

- అధికారుల నిర్లక్ష్యానికి రెక్కలొచ్చిన బిల్డర్లు
- భద్రతా ప్రమాణాలు గాలికి



**నగర నిజం మార్చి14** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో అక్రమ కట్టడాలు రోజు రోజుకు పెరుగుతూ ఆ ప్రాంతాన్ని నిర్మాణాల అడ్డాగా మారుస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా, భద్రతా ప్రమాణాలు పాటించకుండా బిల్డర్లు బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, మౌన సహకారం కారణంగానే ఈ అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన ఇంద్రేశం ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా విస్తరించింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్న కొందరు బిల్డర్లు గ్రామపంచాయతీ అనుమతులతోనే మల్టీ స్టోరీ భవనాలను నిర్మిస్తూ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తున్నారని సమాచారం. నగరాభివృద్ధి నిబంధనల ప్రకారం టౌన్ ప్లానింగ్ శాఖ అనుమతి, భద్రతా ప్రమాణాలు, పార్కింగ్ సదుపాయాలు, రోడ్ల విస్తరణ వంటి అంశాలను పాటించాల్సి ఉన్నప్పటికీ, ఇంద్రేశంలో మాత్రం అవేమీ పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాలు భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇంద్రేశం ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ అక్రమ కట్టడాల వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## రైల్వే టికెట్ను వేరొకరి పేరు మీదకు మార్చొచ్చు!



**న్యూ ఢిల్లీ మార్చ్ 14 (నగరనిజం న్యూస్ );** కన్ఫర్మ్ అయిన రైలు టికెట్పై ప్రయాణించే వ్యక్తి పేరును మార్చుకునే వెసులుబాటును రైల్వే కల్పిస్తోంది. మీ టికెట్ను మీ నాన్న, అమ్మ, బ్రదర్, సిస్టర్, కొడుకు, కూతురు లేదా భార్యా భర్తల పేరు మీదకు మార్చుకోవచ్చు. దీనికోసం ప్రయాణానికి 24 గంటల ముందే టికెట్, ID ప్రూఫ్ రిజర్వేషన్ ఆఫీసర్ను కలవాలి. ప్రభుత్వ ఉద్యోగులు, స్టూడెంట్స్, పెళ్లి బృందాలకు కూడా ఈ ఛాన్స్ ఉంది. ఈ మార్పు ఒక్కసారి మాత్రమే కుదురుతుంది.

## 'కవితక్క'కు తెలంగాణ ఉద్యమకారుడు 'బుడిగె సోమయ్య' జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్ మార్చ్ 14 (నగరనిజం న్యూస్ );** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు 'కల్వకుంట్ల కవితక్క' జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుడు, సంఘ సేవకుడు 'బుడిగె సోమయ్య' ఆమెను కలిసి పూల బోకే ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కవితక్క భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరింత ప్రజాసేవ చేయాలని బుడిగె సోమయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ మరియు సీతాఫల్ మండి నాయకులు పాల్గొన్నారు.

## పటేల్ గూడ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**నగర నిజం మార్చి 14** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లా కృపతో ప్రపంచంలో శాంతి నెలకొని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఇక్బాల్, శ్రీకాంత్, యునుస్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశంలో వాచ్‌మెన్ దంపతుల దారుణ హత్య

- అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తుల దాడి
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**నగర నిజం మార్చి 14** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న దంపతులు అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో దారుణంగా హత్యకు గురైన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఇటీవల వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంద్రేశం ప్రాంతంలో దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ జంట హత్యలు పలు అనుమానాలకు తావి స్తున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం మృతులు మహబూబాబాద్ జిల్లా గూడూ రు మండలం దొంగచింత తాండకు చెందిన ధరావత్ సోముల (45), ఆయన భార్య ధరావత్ మంగమ్మ (40)గా గుర్తిం చారు. జీవనోపాధి కోసం వారు కొన్నేళ్ల క్రితం ఇంద్రేశం ప్రాంతానికి వలస వచ్చా రు. సోముల గత మూడున్నర సంవత్సరాలుగా స్థానిక బిల్డర్ వెంకటేశ్వర రెడ్డి వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తూ కుటు ంబాన్ని పోషిస్తున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు ఇప్పటికే వివాహం కాగా, చిన్న కుమార్తె సానియా హాస్టల్‌లో ఉండి చదువుకుంటోంది. ఈ రోజు ఆమె పదవ తరగతి పరీక్ష రాస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో తల్లిదండ్రులు దారుణంగా హత్యకు గురవడం కుటుంబాన్ని విషాదంలో ముంచేసింది. ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇటీవల మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన ఇంద్రేశం ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దొంగతనాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వాచ్‌మెన్ దంపతుల హత్య మరింత కలకలం రేపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఇబ్రహీంపట్నం మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ దొంతరమోని భార్గవి - రాజు



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 ( నగరనిజం ) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఇబ్రహీంపట్నం మున్సిపల్ 10వ వార్డు ఖానాపూర్ కౌన్సిలర్ దొంతరమోని భార్గవి - రాజు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ 10వ వార్డు ఖానాపూర్ బస్తీ దవాఖానాలో మహిళలకు ఇందిరమ్మ చీరలను కౌన్సిలర్ భార్గవి - రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలో మహిళలందరినీ ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. మహిళాల అభివృద్ధికి, బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆరు గ్యారెంటీలో భాగంగా అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన తాజాగా దేశంలో ఎక్కడ లేని విధంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు సౌకర్యం, అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం, 500కి గ్యాస్ సిలిండర్, గృహ అవసరాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికగా ఎదిగి నలుగురికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళలు పురుషులతో సమానంగా రాణించాలన్నారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ చీరలతో మహిళల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE